News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :201 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 27, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్

- రోహింగ్యా, మైనార్టీ హక్కుల నివేదికపై తీవ్ర ఆగ్రహం!
- ఐక్యరాజ్యసమితి రిపోర్టులోని ఆరోపణల్ని ఖండించిన భారత విదేశాంగ శాఖ
- అది రాజకీయ ప్రేరేపిత రిపోర్ట్ అని ఆగ్రహం
- భారత్ అన్ని వర్గాల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం
- కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!



## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- ఈ రద్దీ రూట్లలో 11 వేల కిలోమీటర్ల మేర 'ఫోర్ ట్రాక్' లైన్లు
- కేంద్రం మాస్టర్ ప్లాన్!
- దేశంలో హై-డెన్సిటీ రైల్వే నెట్‌వర్క్‌ను 4 లైన్లుగా విస్తరణ
- ప్రణాళికను సిద్ధం చేశామన్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీ, గూడ్స్ రవాణా కు ఈ విస్తరణ కీలకమన్న మంత్రి





## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ

- మానవతాసాయం చేస్తామని హామీ
- నేపాల్‌లో మెరుపు వరదలు
- 105 మంది భారతీయులతో సహా 400 మంది మిస్సింగ్
- నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ఫోన్ చేసిన ప్రధాని మోదీ



## చినుకు జాడేది?

- రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- సీజన్‌లో సాధారణ వర్షపాతం కంటే 14 శాతం లోటు
- ఇప్పటివరకు కురవాల్సిన వాన 53.78సెం.మీ.
- కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అధిక వర్షాలు
- 16 జిల్లాల్లో సాధారణం, 15 జిల్లాల్లో లోటు వర్షాలు
- వచ్చేనెల తొలి వారం వరకు అత్తెసరు వర్షాలే
- అక్కడక్కడా తేలికపాటి వానలకు అవకాశం: వాతావరణ శాఖ

హైదరాబాద్

వర్షాభావ పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల సీజన్ మూడో వంతు ముగుస్తున్నా వర్షాలు మాత్రం ఆశాజనకంగా కురవడం లేదు. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి తక్కువ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తుగా అంచనాలు విడుదల చేసింది. ఈక్రమంలో సీజన్ మొదట్నుంచీ రాష్ట్రంలో అత్తెసరు వర్షాలే కురుస్తున్నాయి. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు 53.78 సెంటీమీటర్ల సగటు వర్షపాతం కురవా ల్సి ఉండగా ఇప్పటివరకు - మిగతా3లో

## అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ

- ఒలింపిక్స్‌లో తెలంగాణ సత్తా చాటేలా కొరియా స్పోర్ట్స్ వర్సిటీతో ఒప్పందం
- దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్ఎస్‌యూ బృందంతో చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పారిస్ ఒలింపిక్స్‌లో కేఎన్ఎస్‌యూ అథ్లెట్లు 16 మందికి పతకాలు
- ఒప్పందం గురించి ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి రేవంత రెడ్డి



హైదరాబాద్

పల్లెలు, పట్టణాల నుంచి ఒలింపిక్ పోడియం వైపు ప్రయాణానికి తెలంగాణ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ యంగ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో ఎంవోయూ చేసుకుంది. ఎంవోయూపై హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచంలోని అత్యున్నత క్రీడా ప్రతిభ సంస్థల్లో ఒకటైన కేఎన్ఎస్‌యూతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంవోయూ చేసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారు దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్ఎస్‌యూ బృందాన్ని కలిసి భాగస్వామ్యంపై చర్చించిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో ఎంవోయూ తెలంగాణ క్రీడా ప్రతిభకు అథ్లెటిక్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, అత్యున్నత స్థాయి విద్య విధానాలకు వారధిగా సీఎం అభివర్ణించారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా 31 పతకాలు సాధించగా అందులో - మిగతా3లో



## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!

- ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డు స్థాయిలో పతనం
- ఒక అమెరికా డాలర్‌కు 20 లక్షల రియాల్స్‌కు చేరిన విలువ
- అమెరికా ఆంక్షలు, యుద్ధం కారణంగా తీవ్రమైన సంక్షోభం
- ఆకాశాన్నంటిన ధరలతో సామాన్యుల అవస్థలు
- జీతాలకు, ఖర్చులకు పొంతన లేక ప్రజల ఇబ్బందులు

## వేటేస్తారా... వదిలేస్తారా?

- మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్‌లో ఆసక్తికర పరిణామాలు
- డిప్యూటీ సీఎం భట్టితో కొండా మురళి భేటీ
- కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తనకేం సంబంధమన్న మురళి
- అంతకుముందే ప్రజాభవన్‌కు వచ్చిన ఉత్తమ్, శ్రీధర్‌బాబు, రాజగోపాల్‌రెడ్డి
- ఏది పడితే అది రాస్తే మర్యాదగా ఉండదని కొన్ని మీడియాలకు రాజగోపాల్‌రెడ్డి హెచ్చరిక..
- సాయంత్రం బెంగళూరుకు వెళ్లిన భట్టి... ఖర్గేను కలిసే చాన్స్
- అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యే లోపు సురేఖ ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్



హైదరాబాద్

దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ ఊహించని మలుపులు తిరుగుతోంది. ఆమెపై వేటు వేయాల్సిందేనంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో శంఖంలో పోయడమే తరువాయి అనుకుంటున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారిక నివాసమైన ప్రజాభవన్ వేదికగా నాటకీయ ఘటనలు జరిగాయి. యాదృచ్ఛికమో ఏమో తెలియదు కానీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన మరుసటి రోజు బుధవారం భట్టి నివాసంలో కొండా మురళీ కనిపించారు. ఆయన వచ్చిన సమయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా అక్కడే ఉన్నారు. దీంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో కనిపించింది. కొండా - మిగతా3లో



## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

- అఖిలేశ్ యాదవ్ భారీ ఎన్నికల హామీ
- త్వరలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు
- పోటాపోటీగా హామీలు గుప్పిస్తున్న బీజేపీ, ఎస్పీ
- ఉద్యోగాల్లో మహిళలను 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న అఖిలేశ్

## వచ్చే నెలలో కొత్త పింఛన్లు!

- దరఖాస్తు చేసుకొనేందుకు ఆరు రోజులే గడువు
- కొత్త పింఛనుదారులకు వచ్చే నెల నుంచి ఎంపిక ప్రక్రియ
- పింఛను దరఖాస్తులకు ఈ నెలాఖరుతో ముగియనున్న గడువు
- ఇప్పటికే అర్జీలు పెట్టిన 3,00,000 మంది



హైదరాబాద్

తెలంగాణలో చేయూత పథకం కింద కొత్త పింఛనుదారుల ఎంపిక ప్రక్రియ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. పింఛను దరఖాస్తులకు గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. సెప్టెంబరు 1 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) అన్ని జిల్లాల అధికారులకు తెలియజేసింది. అర్హత కలిగిన వారందరికీ పెన్షన్ సాయం అందేలా ఎంపిక చేయాలని అధికారులు భావిస్తున్నారు. తండాలు, గూడేలు, మారుమూల గిరిజన ఎస్సీ కాలనీలు, పట్టణ ప్రాంతాల్లోని మురికివాడల్లోని దరఖాస్తుదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించింది. కొత్త పెన్షన్ కోసం ఈ నెల 9 నుంచి దరఖాస్తుల ప్రక్రియ - మిగతా3లో

# వేటేస్తారా... వదిలేస్తారా?

-మొదటిపేజీ తరువాయి

ఎపిసోడ్‌ను కోల్డ్‌స్టోరేజీలో పెట్టే దిశలో పరిణామాలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది. అయితే సురేఖ కుటుంబంతో మాట్లాడే బాధ్యతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. భట్టికి అప్పగించారని, అందులో భాగంగానే మురళీని కలిశారని అంటున్నారు.

**కలిసి వచ్చారా..?**

మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు, అసమ్మతికి మారుపేరైన రాజగోపాల్‌రెడ్డి ప్రజాభవన్‌లో ఉన్న సమయంలోనే మురళీ కూడా రావడం అత్యంత రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, గ్లోబల్ సమ్మిట్‌పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కోసం ఉత్తమ్, శ్రీధర్‌బాబు వచ్చారని, తన నియోజకవర్గ పనుల కోసం రాజగోపాల్‌రెడ్డి వచ్చారే తప్ప ముందస్తు సమాచారం ప్రకారం రాలేదని ప్రజాభవన్ వర్గాలు తెలిపాయి. కానీ, మురళీని కలిసేందుకు భట్టి సమ్మతించడం, సీఎంతో ఆయన ఎప్పటికప్పుడు మాట్లాడుతుండటం, సాయంత్రానికి హడావిడిగా బెంగళూరుకు బయలుదేరి వెళ్లడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ వ్యక్తమవుతోంది. భట్టి భుజంపై తుపాకీ పెట్టి సురేఖ కుటుంబాన్ని కాల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా లేదంటే తొందరపడద్దనే ధోరణితో సీఎం ఉన్నారా... లేదా సురేఖ వ్యవహారం మధ్యే మార్గంలో వెళ్తుందా అన్న చర్చ గాన్ధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. భట్టి గురువారం బెంగళూరులో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే మాత్రం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే సెపట?టంబర్ 7 నాటికే కొండా ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్ పడుతుందని సమాచారం.

**మురళీ ఏమన్నారంటే...**

మురళీ, భట్టి భేటీలో ఏం జరిగిందన్నది కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం భట్టి కొంత గట్టిగానే మాట్లాడినట్టు తెలుస్తోంది. సుస్మిత చేసిన వ్యాఖ్యలు సీఎంను కించపరిచేలా, పార్టీని నష్టపరిచేలా ఉన్నాయని చెప్పినట్లు సమాచారం. అయితే, సుస్మిత మాటలతో తనకేం సంబంధమని మురళీ చెప్పినట్టు తెలిసింది. పదేపదే వివాదాలకు కారణమవడం, జిల్లా నేతలతో సమన్వయంతో వ్యవహరించలేకపోవడం, సీఎంతో ముఖాముఖి కలిసే పరిస్థితి కూడా లేకుండా చేసుకోవడం లాంటి అంశాలపై ఇద్దరూ చర్చించినట్టు సమాచారం. అనంతరం మురళీ మీడియాతో మాట్లాడుతూ.. తాను ఓ బిల్లు కోసం భట్టి దగ్గరకు వచ్చానని చెప్పారు. సుస్మిత వ్యాఖ్యల గురించి తాను భట్టితో మాట్లాడలేదని, ఆ వ్యాఖ్యలకు తనకు ఏం సంబంధమని ప్రశ్నించారు. 'అది నా బిడ్డకు సంబంధించింది. ఆమెకు 35 ఏళ్ల వయసు.. 15 ఏళ్ల పిల్లలున్నారు. వరల్డ్ చాంపియన్ అయిన కొడుకు ఉన్నాడు.

ఆమె మనోభావాలు ఆమెకు ఉండొచ్చు. ఎవరి స్వతంత్రత వారిది... ఆమెను ప్రశ్నించే హక్కు మాకు లేదు. ఆమె ప్లాన్ ఏలో భాగంగా ఏదో మాట్లాడింది. ప్లాన్ బీలో ఏం చేస్తుందో.. ఆమె మనసులో ఉన్నది మాకెలా తెలుస్తుంది. కవిత గారు పోయారు. అలానే ఎవరి నిర్ణయం వాళ్లు తీసుకుంటారు. మాకు సోనియా, రాహుల్, ప్రియాంకా గాన్ధీలపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మేం కాంగ్రెస్‌లోనే ఉంటాం' అని మురళీ వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గ విషయాలు మాట్లాడేందుకు ప్రజాభవన్‌కు వచ్చానన్నారు. తాను ఎప్పుడూ ముఖ్యమంత్రి గురించి, వ్యక్తిగతంగా ఎవరి గురించీ మాట్లాడలేదన్నారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో హైకమాండ్‌దే తుది నిర్ణయమని, ఏఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా శిరసావహించాల్సిందేనన్నారు. సురేఖ విషయంలోనూ హైకమాండ్‌దే తుది నిర్ణయమని, ఈ విషయంలో సీఎం అభిప్రాయమే తన అభిప్రాయమన్నారు.

**ఒళ్లు దగ్గర పెట్టుకో రాధాకృష్ణ: రాజగోపాల్ రెడ్డి**

రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానల్, ఆ చానల్ ఎండీ రాధాకృష్ణకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఏబీఎన్ చానల్ ఎవరికి సపోర్ట్ చేస్తోంది. కొంచెం ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉంటే మంచిది. లేదంటే మర్యాద దక్కదు. మా కెపాసిటీ ఏంటో చూపిస్తే మీ చానల్, పేపర్ ఉండవు. తెలంగాణలో నిజమైన ఉద్యమకారులు, నిజాయితీపరులు ఎంతోమంది ఉన్నారు. ఇతర పార?టల నుంచి వచ్చిన వ్యక్తులు ఉన్నతస్థాయిలో ఉండొచ్చు. అంతమాత్రాన పార్లమెంటులో తెలంగాణ కోసం కొట్లాడిన మాలాంటి వ్యక్తులను కించపరచొద్దు. అసలైన కాంగ్రెస్ రక్తం మాది. మా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా కథనాలు రాస్తే బాగుండదని హెచ్చరిస్తున్నా. మీడియా ముసుగులో మమ్మల్ని బలహీనపర్చే విధంగా ప్రయత్నించడం మంచిది కాదు. ఎవరు చేస్తున్నారో వారికే చెబుతున్నా. కొందరు వ్యక్తుల గురించి, వారిని బలంగా చేసేందుకు నా లాంటి వారిని బలహీనులను చేయొద్దు. జాగ్రత్తగా ఉండండి... ఇలాంటి చానళ్లు, పేపర్లు 100 పెడతా. మాకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదు' అని రాజగోపాల్‌రెడ్డి హెచ్చరించారు.

# విధానాలు రూపొందించిన విద్యాశాఖే ఉల్లంఘించింది

## విదేశీ పర్యటనకు టీచర్ల ఎంపికపై తీవ్ర విమర్శలు

నిబంధనలను రూపొందించిన విద్యాశాఖే వాటిని అతిక్రమించడం ఆరోపణలు, విమర్శలకు దారితీస్తోంది. విదేశాల విద్యా వ్యవస్థలను అధ్యయనం చేసే లక్ష్యంతో ఆయా దేశాలను సందర్శించే ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదులు, ఉదంతాలు వస్తున్నా విద్యాశాఖ ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. మొదటి వడతలో భాగంగా ఒక్కో దేశానికి 40 మంది చొప్పున అధికారులు, ఉపాధ్యాయులు కలిపి మొత్తం 160 మందిని నాలుగు బృందాలుగా ఫిన్లాండ్, జపాన్, సింగపూర్, వియత్నాం దేశాలకు పంపాల్సి ఉంది.




**ఇతర ఉపాధ్యాయులూ వెళ్లొచ్చు కదా?**

టీచర్లకు విదేశాల్లో శిక్షణ, అధ్యయనంలో భాగంగా ఇప్పటికే ఫిన్లాండ్ టూర్ పూర్తయింది. ఇటీవలే జపాన్, సింగపూర్ పర్యటనల కోసం ఎంపికైన ఉపాధ్యాయుల జాబితాను కూడా విద్యాశాఖ విడుదల చేసింది. అయితే ఇందులో పలువురి ఎంపికకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘించినట్లు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీని గురించి ఫిర్యాదులు చేస్తున్నా ఫలితం లేదంటూ పేర్కొంటున్నాయి. ఒకవేళ నిబంధనల్లో సడలింపు ఉన్నట్లు అధికారికంగా ప్రకటిస్తే ఆసక్తి ఉన్న ఇతర ఉపాధ్యాయులకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం లభిస్తుంది కదా? అంటూ ప్రశ్నిస్తున్నాయి.

**ప్రధాన అర్హతా ప్రమాణాలు :**

వయస్సు 55 సంవత్సరాల లోపు ఉండాలి.

కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉండాలి.

ఉపాధ్యాయుడు పనిచేసే పాఠశాలలో కనీసం 100 మంది విద్యార్థులు ఉండాలి.

ఉపాధ్యాయులు లేదా అధికారులపై ఎలాంటి ఛార్జి?షీట్లు, క్రిమినల్ కేసులతో పాటు ఎటువంటి నేర ఆరోపణలపై విచారణ పెండింగ్? ఉండకూడదు.

గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు లేదా క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న వ్యక్తులను ఎంపిక చేయకూడదు.

**విద్యార్థులు తక్కువగా ఉన్నా ఎంపికయ్యారు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ ప్రైమరీ స్కూల్ టీచర్ సింగపూర్ పర్యటనకు ఎంపికయ్యారు. అయితే ఆ పాఠశాలలో కేవలం 49 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్?జీటీ) కేటగిరీలో కేవలం ఇద్దరు అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నందున వారి పనితీరును పరిశీలన చేసిన తర్వాతే ఎంపిక చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇదే జిల్లాలో మరో పాఠశాలలో 100 కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఒక స్కూల్ అసిస్టెంట్ హోదాలో ఉన్న ఉపాధ్యాయుడు జపాన్ పర్యటనకు ఎంపికయ్యారు. పాఠశాలలో కనీస విద్యార్థుల సంఖ్య ఉండాలన్న నిబంధనను కచ్చితంగా అమలు చేస్తారని చాలా మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోలేదు.

**నైతికంగా అతని ఎంపిక సరికాదు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోనే ఓ పాఠశాల నుంచి ఒక స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) సింగపూర్ పర్యటనకు ఎంపికయ్యారు. అయితే గతంలో ఇతను బోగస్ మెడికల్? బిల్లులను సమర్పించాడని విద్యాశాఖ విచారణలో తేలడంతో అతణ్ని సస్పెండ్ చేయడంతో పాటు మూడు ఇంక్రిమెంట్లు కోత పెడుతూ శిక్ష విధించారు. అతనిపై ఉన్న కేసు కోర్టులో కొట్టేశారని అధికారులు చెబుతున్నప్పటికీ ఈ ఎంపిక నైతికంగా సరికాదని విద్యావేత్తలు విమర్శిస్తున్నారు.

**అధికారులకు ఏజ్ లిమిట్ లేదు**

జపాన్ పర్యటనకు వెళ్లేందుకు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఇన్‌ఛార్జ్ ఎమ్ఈవో ఎంపికయ్యారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడైన ఈయన సర్వీసు పూర్తి కావడానికి కేవలం ఒక సంవత్సరం మాత్రమే మిగిలి ఉంది. 55 ఏళ్ల వయోపరిమితి నిబంధనను ఉల్లంఘించి ఆయనను ఎంపిక చేశారు. అధికారుల విభాగానికి వయసు నిబంధన వర్తించదని, ఆయా జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీల ద్వారా ఈ ఎంపిక చేసినట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ పేర్కొన్నారు. అయితే ఇలా ఎక్కువ కాలం సర్వీసులో ఉన్న చాలా మంది ఉపాధ్యాయులను విస్మరించడం గమనార్హం.

జపాన్ పర్యటన జాబితాలో కొంతమంది విద్యాశాఖ అధికారులు కూడా ఉన్నారు. వారిలో ఇద్దరు వివిధ ఆరోపణలకు సంబంధించి విచారణను ఎదుర్కొంటున్నారు. ఆ అంశాలను పరిశీలించకుండానే వారిని ఎంపిక చేశారు. విదేశీ టూర్లకు సంబంధించిన జాబితా విడుదలైన తర్వాత వారి స్థానంలో ఇప్పుడు మరో ఇద్దరిని ఎంపిక చేయడం విద్యాశాఖపై ఆరోపణలకు తావిస్తోంది.

# స్మార్ట్ కార్డులపై క్రెడిట్ వార్




**నల్గొండ :** తెలంగాణలో కొత్తగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ వివాదం ముదురుతోంది. కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్.. కేంద్రం ఖఓఉఐంజ కింద భారీగా సబ్సిడీ భరిస్తున్నప్పటికీ రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణలో సన్నబియ్యం పంపిణీకి తాము కూడా భారీగా నిధులు వెచ్చిస్తున్నామని స్పష్టం చేస్తోంది.రేషన్ బియ్యం విషయంలో కేంద్రం, రాష్ట్రం రెండింటికీ ఆర్థిక బాధ్యతలు ఉన్నాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం, ఖఓఉఐంజ కింద పేదలకు అందించే ధాన్యంపై కేంద్ర ప్రభుత్వం భారీ సబ్సిడీని భరిస్తోంది. అదే సమయంలో లబ్ధిదారుల గుర్తింపు, ధాన్యం రవాణా, నిల్వ, రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ వంటి వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వానికి కీలక పాత్ర ఉంది.తెలంగాణ ప్రభుత్వం కేంద్రం అందించే కోటాకు అదనంగా లబ్ధిదారులకు సన్నబియ్యం అందించేందుకు సొంత నిధులు ఖర్చు చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్నారు. దీంతో మొత్తం రేషన్ వ్యవస్థకు సంబంధించిన ఖర్చును పూర్తిగా కేంద్రానిదే లేదా పూర్తిగా రాష్ట్రానిదే అని చెప్పడం వాస్తవ పరిస్థితిని సరళీకరించినట్లే అవుతుంది.కేంద్రం సన్నబియ్యం వ్యయాన్ని పూర్తిగా భరిస్తే ప్రధాని మోదీ ఫొటో పెట్టేందుకు అభ్యంతరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. కేంద్రం మాత్రం వేల కోట్ల రూపాయల మేర నిధులు, సబ్సిడీలు అందిస్తున్నప్పుడు తమ పాత్రను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వాదిస్తోంది.కానీ ఇక్కడ మరో కీలకమైన ప్రశ్న తలెత్తుతోంది. ప్రజల కోసం ఖర్చు చేస్తున్న ప్రజాధనంతో అందించే సంక్షేమ పథకాలకు రాజకీయ నాయకుల ఫొటోలు అవసరమా?రేషన్ కార్డు అనేది పేదల ఆహార హక్కుతో ముడిపడిన అధికారిక పత్రం. అది ఏ పార్టీకి చెందిన ప్రచార సాధనం కాదు. సంక్షేమ పథకాలపై రాజకీయ నేతల ఫొటోల కోసం కేంద్రం, రాష్ట్రం పోటీ పడటం కంటే.. ఆ పథకాల ప్రయోజనం ప్రజలకు ఎంత సమర్థంగా చేరుతుందన్నదే ముఖ్యం.రేషన్ బియ్యం కోట్లాది కుటుంబాల జీవితాలను నేరుగా ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ పథకం ద్వారా రాజకీయ మైలేజ్ పొందాలని కేంద్రం, రాష్ట్రంలోని అధికార పార్టీలు రెండూ కోరుకోవడం సహజమే.బియ్యం వెనుక ప్రధాని మోదీ ప్రభుత్వం ఉందన్న సందేశం బలంగా వెళ్తే బీజేపీకి ప్రయోజనం. అదే సమయంలో సన్నబియ్యం, అదనపు కోటా, పంపిణీ వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటే కాంగ్రెస్‌కు రాజకీయ లాభం.అందుకే బియ్యం కంటే 'క్రెడిట్' పెద్ద అంశంగా మారుతోంది.కిషన్ రెడ్డి ప్రతిపాదించినట్లుగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కేంద్రం నేరుగా రేషన్ పంపిణీ చేయడం కూడా ఆచరణలో అంత సులభమైన విషయం కాదు. రేషన్ వ్యవస్థ అనేది కేవలం బియ్యం సరఫరా కాదు. లబ్ధిదారుల డేటా, రవాణా, గోదాములు, రేషన్ డీలర్ల వ్యవస్థ, స్థానిక పర్యవేక్షణ వంటి అనేక అంశాలతో కూడిన సంక్లిష్ట వ్యవస్థ. కేంద్రం సమాంతరంగా మరో పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయడం కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో కొత్త సమస్యలకు దారితీసే అవకాశం ఉంది.కేంద్రం ఎంత ఖర్చు చేస్తోంది? రాష్ట్రం ఎంత భరిస్తోంది? కార్డుపై ఎవరి ఫొటో ఉండాలి? అనే రాజకీయ వాదనల మధ్య అసలు లబ్ధిదారుడి సమస్య పక్కకు వెళ్లకూడదు.పేదలకు బియ్యం సకాలంలో అందుతోందా? నాణ్యత ఎలా ఉంది? అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ చేరుతోందా? పంపిణీలో పారదర్శకత ఉందా? ఇవే ప్రధాన ప్రశ్నలు కావాలిరేషన్ కార్డుపై ఎవరి ఫొటో ఉన్నా.. ప్రజలకు కావాల్సింది రాజకీయ ప్రచారం కాదు, తమ హక్కుగా అందాల్సిన నాణ్యమైన ఆహారం. అందుకే ఈ వివాదంలో గెలవాల్సింది కేంద్రం కాదు, రాష్ట్రం కాదు. లబ్ధిదారుడే గెలవాలి.

## అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ

-మొదటిపేజీ తరువాయి

కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. కేఎన్ఎస్‌యూ విశిష్ట సంస్కృతి రాష్ట్రానికి తీసుకురావాలనుకుంటున్నామని తెలిపారు.

**యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా**

తెలంగాణ రాష్ట్రంలో యువ అథ్లెట్లకు ప్రపంచ స్థాయి క్రీడా సామర్థ్యాలు నేర్చుకునే కొత్త అవకాశాలు సృష్టించేలా ఎంవోయూ చేసుకోవడంలో క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అధికారులు కీలక పాత్ర పోషించారంటూ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మన దేశం 2036 ఒలింపిక్స్ వైపు చూస్తున్న సందర్భంలో కేవలం ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, భారత్ గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను తయారు చేసేందుకు తెలంగాణ సిద్ధమవుతోందన్న సీఎం యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా అంటూ వ్యాఖ్యానించారు.

**అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ**

కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం తెలంగాణ క్రీడా రంగానికి చరిత్రాత్మక ముందడుగని క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభివర్ణించారు. ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణను రాష్ట్ర క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మన ప్రతిభకు అంతర్జాతీయ వేదికలు మరింత చేరువ కానున్నాయని వివరించారు.

## వచ్చే నెలలో కొత్త పింఛన్లు!

-మొదటిపేజీ తరువాయి

మొదలైంది. మంగళవారం వరకు 3,03,066 మంది అర్జీలు పెట్టుకున్నారు. ఇంకా ఆరు రోజుల గడువు ఉండగా మరో రెండు లక్షల దరఖాస్తులు వస్తాయని సెర్ప్ అంచనా. 2.5 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ సంస్థ తెలిపింది. ఈ మేరకు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపిక ప్రక్రియలో మహిళా సంఘాలు సాయం చేయాలని సెర్ప్ సూచించింది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధికారుల నివేదికలు మండల, పట్టణాల ద్వారా జిల్లా కలెక్టర్లకు, అక్కడి నుంచి సెర్ప్ ప్రధాన కార్యాలయానికి చేరుతుంది. వాటిని పరిశీలించి సీఈవో కొత్త లబ్ధిదారులను ఖరారు చేస్తారు.

**ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రక్రియ వేగవంతం**

చేయూత పింఛను దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేశామని డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం 25 మంది ఆపరేటర్లతో ఆన్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియను ముమ్మరం చేశామని ఆయన చెప్పారు. ఇప్పటివరకు 2,600 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రాసెస్ చేశామన్నారు. 1,660 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, విచారణ పూర్తి చేసిన తర్వాత ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుల నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నామని ఆయన వెల్లడించారు.

## చినుకు జాడేది?

-మొదటిపేజీ తరువాయి

46. 47 సెంటీమీటర్ల వర్షం నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో సాధారణం కంటే 14 శాతం లోటు వర్షపాతం ఉంది. సీజన్‌లో ఇప్పటివరకు భారీ వర్షాలు నమోదు కా లేదు. రుతుపవనాల కదలికలు చురుకుగా ఉన్నప్పటికీ వేగంగా వీస్తున్న గాలుల ప్రభావంతో వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడడంలేదని నిపుణులు చెబుతున్నారు.

15 జిల్లాల్లో లోటు...: రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు తేలికపాటి వర్షాలే నమోదయ్యాయి. ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసినప్పటికీ ఎక్కువ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులున్నాయి. ఇప్పటివరకు 15 జిల్లాల్లో 20 శాతం కంటే అధికంగా లోటు వర్షపాతం నమోదైంది. మరో 16 జిల్లాల్లో వర్షపాతం సాధారణమని వాతావరణ శాఖ చెబుతున్నప్పటికీ ఇందులోనూ చాలా జిల్లాల్లో 10 నుంచి 15శాతం లోటు ఉన్న జిల్లాలు ఆరు జిల్లాలున్నాయి. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా వర్షపాతం తీరును పరిశీలిస్తే... కేవలం రెండు మండలాల్లో మాత్రమే అత్యధిక వర్షపాతం నమోదైంది. 73 మండలాల్లో అధిక వర్షపాతం, 269 మండలాల్లో సాధారణ వర్షపాతం, 273 మండలాల్లో లోటు వర్షపాతం, నాలుగు మండలాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదైంది.

**జిల్లాల వారీగా వర్షపాతం తీరు...**

లోటు: ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగుడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, మేడ్చల్--మల్కాజ్‌గిరి, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, సూర్యాపేట్, ఖమ్మం, నారాయణపేట.

సాధారణం: కుమ్రుంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, ములుగు

అధికం: కామారెడ్డి, మెదక్

**మరో పదిరోజులు అంతంతే...**

రాష్ట్రంలో వర్షాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని, ఈ నెల రెండో వారం నుంచి ఇప్పటివరకు వర్షాలు అత్యంత పరిమితంగానే ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షానికి అనుకూల వాతావరణం ఏర్పడడం లేదని, రుతుపవనాలు విరామదశలో ఉన్నట్లు పేర్కొంటున్నారు. రానున్న పది రోజుల వరకు వర్షాలు తక్కువగా నమోదవుతాయని అభిప్రాయపడుతున్నారు. సెప్టెంబర్‌లో బంగాళాఖాతంలో ఒకటి రెండు బలమైన అల్పపీడనాలు ఏర్పడితే పరిస్థితి పూర్తిగా మారవచ్చని, సెప్టెంబర్ 10వ తేదీ తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ అల్పపీడనం పశ్చిమ/వాయవ్య దిశలో కదిలితే రాష్ట్రంలో వర్షాలకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## అధ్యక్షా పదవులు ఎప్పుడు...

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చి మూడేళ్ల సమయం గడుస్తున్నా, పార్టీ కోసం పని చేసిన క్షేత్రస్థాయి కార్యకర్తలను కాంగ్రెస్ నాయకత్వం కనీసం పట్టించుకోకపోవడంపై పార్టీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం తమ పదవులు, అధికారిక ప్రాధాన్యతలకే పరిమితమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జుల వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, కార్యకర్తల గుర్తింపు విషయంలో వారి నిర్లక్ష్యాన్ని ప్రశ్నించడం పార్టీలో జరుగుతున్న అంతర్గత పోరుకు అద్దం పడుతోంది.సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు, వివిధ కార్పొరేషన్లు , స్థానిక నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం వెంటనే ప్రతిపాదనల జాబితాను అందజేయాలని మహేష్ గౌడ్ పలుమార్లు మంత్రులు, ఎమ్మెల్యేలను కోరినప్పటికీ, వారి నుంచి ఆశించిన స్పందన రాకపోవడం శోచనీయం. నియోజకవర్గ స్థాయిలో కష్టపడిన నాయకుల వివరాలను పంపాల్సిందిగా పదే పదే సూచిస్తున్నా, నేతలు జాబితాలను పంపడంలో జాప్యం చేస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో 70 శాతం పదవులను ఏళ్లనుంచి పార్టీని నమ్ముకుని ఉన్న పాతవారికి, 30 శాతం పదవులను కొత్తగా వచ్చిన వారికి సిఫార్సు చేయాలని స్వయంగా పార్టీ అధినేతే బతిమాలుతున్నట్లుగా కోరుతున్నా నేతలు పట్టించుకోకపోవడం పట్ల కేడర్ తీవ్ర ఆగ్రహంతో ఉంది.అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు పదవులు, ప్రాధాన్యతలు దక్కితే చాలన్నట్లుగా కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాత్రింబవళ్లు శ్రమించి పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన సాధారణ కార్యకర్తలు, ఇప్పుడు తమ సమస్యలు చెప్పుకుందామన్నా మంత్రులు, ఎమ్మెల్యేల దర్శనం దొరకని పరిస్థితి నెలకొంది. కనీసం తమకు రావలసిన నామినేటెడ్ పోస్టుల విషయంలోనైనా న్యాయం జరుగుతుందా అంటే, నేతల అలసత్వం వల్ల ఆ ప్రక్రియ కూడా మూలనపడిపోతోందని కింది స్థాయి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేడర్‌ను గౌరవించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ స్వార్థ రాజకీయాలను, వర్గపోరును పక్కనపెట్టి తక్షణమే నామినేటెడ్ పోస్టుల జాబితాలను టీపీసీసీకి పంపించకపోతే, కింది స్థాయిలో మొదలైన ఈ అసంతృప్తి జ్వాలలు పార్టీకి పెద్ద గండంగా మారే ప్రమాదం ఉంది

# రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ మండల, జిల్లా ప్రజలకు మీడియా ద్వారా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.

సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు.

ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు.

మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

రాఖీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆనందాన్ని తీసుకురావాలని అన్నారు.

ప్రజలందరూ ఐకమత్యంతో, సోదరభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధం మరింత బలపడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

మండల, జిల్లా ప్రజలందరికీ మరోసారి హృదయపూర్వక రాఖీ పండుగ శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపినారు తెలిపారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మామిడి సత్తిరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి జిల్లా ప్రజలకు, మండల ప్రజలకు మీడియా ద్వారా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మీడియా ద్వారా ఆయన మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటామని అన్నారు.

ఈ పండుగ ప్రతి కుటుంబంలో ప్రేమ, ఆప్యాయతలు, ఆనందాలను నింపాలని ఆకాంక్షించారు.

అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న అనురాగం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుకున్నారు.

జిల్లా, మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ప్రతి ఇంటా ఆనందం, ఐక్యత, సోదరభావం వెల్లివిరియాలని అన్నారు.

రాఖీ పండుగ కుటుంబ బంధాల విలువను మరింత పెంచుతుందని పేర్కొన్నారు.

ప్రజలందరూ పరస్పరం ప్రేమాభిమానాలతో మెలగాలని పిలుపునిచ్చారు.

ఈ రాఖీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, సంతోషాలు తీసుకురావాలని కోరుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండల ప్రజలకు, మహిళా సోదరీమణులందరికీ హృదయపూర్వక రాఖీ పండుగ శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపారు.

# గ్రామ ప్రజలకు మండల ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు.

**| సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాంచనపల్లి గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి .**



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మీడియా ద్వారా రేసు బుచ్చిరెడ్డి, మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటామని అన్నారు.

ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.

అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు మరింత బలపడాలని కోరుకున్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అభిలషించారు.

గ్రామంలో ప్రతి కుటుంబం ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

మండల ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

సోదర సోదరీమణుల అనుబంధం ఎల్లప్పుడూ చిరస్థాయిగా ఉండాలని అన్నారు.

రాఖీ పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ప్రజలందరికీ మరోసారి హృదయపూర్వక రాఖీ పండుగ శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది :

**ధరూర్ మండలం, కె. టి దొడ్డి మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలో మార్లబీడు గ్రామాలలో, కె. టి దొడ్డి కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరయ్యారు. ధరూర్ మండలం మార్లబీడు గ్రామానికి చెందిన వీరేష్ కు మంజూరు కావడం జరిగినది.నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే తనయుడు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే తనయుడు కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే తనయుడు కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

కె. టి దొడ్డి మండలం కేంద్రంలో గ్రామానికి చెందిన అంజనేయులు మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది

ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి గారికి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్ట్ సుభాన్, వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఛైర్మెన్ హనుమంతు, సర్పంచ్ నారాయణ నాయకులు కురుమన్న, శ్రీరాములు, ఉరుకుందు, యుగేందర్ గౌడ్, వెంకటేష్, వీరేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




సి.కే న్యూస్ నేరడిగొండ

మెగా.ఉచిత వైద్య శిబిరం: హార్వెస్ట్ మినిస్ట్రీస్ మరియు ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంయుక్త ఆధ్వర్యంలో వాగ్దారి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించరూ

ఈ శిబిరంలో వాగ్దారి పరిసర గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు రక్త పరీక్షలు, బీపీ మరియు షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్స్-రే, దంత వైద్య పరీక్షలు, స్త్రీల ఆరోగ్య పరీక్షలు మరియు ఈసీజీ పరీక్షలు నిర్వహించారు.

అర్హులైన రోగులకు వైద్యుల సూచనల మేరకు ఉచితంగా కంటి అద్దాలు మందులు పంపిణీ చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

గ్రామ సర్పంచ్ శ్రీ. జాదవ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇంత పెద్ద వైద్య శిబిరం తమ గ్రామంలో జరగడం ఇదే మొదటిసారని, ప్రజల ఆరోగ్యం కొరకు ఆలోచించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. హార్వెస్ట్ మినిస్ట్రీస్ కోఆర్డినేటర్ శ్రీధర్ మాట్లాడుతూ మారుమూల, గ్రామీణ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడమే తమ డైరెక్టర్ శ్రీ. రాయపాటి కాలేబ్ గారి లక్ష్యమని తెలియజేశారు.

ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ మెడికల్ ఇంచార్జ్ జయరాజ్, క్యాంపులో జరిగే పరీక్షల వివరాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ. జాదవ్ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ సోయం లక్మణ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పాస్టర్ పిడుగు సునీల్, హార్వెస్ట్ మరియు ఆశ్రయం వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను తొలగించాలి



**సిపిఎం డివిజన్ కార్యదర్శి మ డుపల్లి గోపాలరావు**

మధిర ఆగస్ట్ 27(సికె న్యూస్) ప్రతినిధి: మధిర స్థానిక బోడెపుడి భవన్ నందు సిపిఎం పార్టీ మధిర రూరల్ మండలం కమిటీ సమావేశం ఓట్ల శంకర్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొ చ్చిన యూరియా మరియు ఇతర రసాయన ఎరువులు కొనుగోలు కొరకు యాప్ నిర్దేశించడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల దుకాణాలలో అందుబాటులో రైతుల అవసరాల కు సరిపడా యూరియా డి ఏ పి మరియు ఇతర ఎరువులు అందుబాటులో లేకపోవడం వల్ల ఆందోళన చెందుతున్నారు. సుదూర ప్రాంతాల నుండి మందు కట్టలు కొనుగోలు చేసి సొంత గ్రామాలకు పొలాలకు తీసుకెళ్లడం పెద్ద సమస్యగా మారిందని అన్నారు. అన్నం పెట్టే అన్నదాతకు సహాయం చేయాల్సిన ప్రభుత్వం కుంటి సాకులు చెప్పి ఇబ్బందులు గురిచేయ డం ఏమిటని? ప్రశ్నించారు. యాపులకు వ్యతిరేకంగా రైతాంగాని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మండల కార్యదర్శి మందా సైదులు పాపినేని రామనరసయ్య మందడపు ఉపేందర్ రావు నాయుడు శ్రీరాములు గౌరారాజు ధనలక్ష్మి షేక్ ఉద్దండు సాహెబ్ దొంతి వీరాచారి వడ్రానపు మధు అంకె శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ బొడ్డు పెల్లి ఉమా కృష్ణ.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.లింగరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ ప్రజలకు రాఖీ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపారు. ఆయన మీడియా ద్వారా మాట్లాడుతూ తన పదేళ్ల పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అనేక అభివృద్ధి పనులు చేపట్టినానని. ప్రభుత్వ నిధులను గ్రామానికి తీసుకువచ్చి ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేసినానని.

గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశారు.

రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు.

ఈ పండుగ ప్రతి కుటుంబంలో ప్రేమ, ఆప్యాయతలు, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.

గ్రామంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

అన్నాచెల్లెళ్ల బంధాలు మరింత బలపడాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని అన్నారు.

లింగరాజుపల్లి గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ, ముఖ్యంగా అక్కాచెల్లెళ్లకు హృదయపూర్వక రాఖీ పండుగ శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపారు.

# రాఖీ పండుగ శుభాకాంక్షలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమిడి మహేందర్‌రెడ్డి మండల, జిల్లా ప్రజలకు రాఖీ పండుగ శు భాకాంక్షలు మీడియా ద్వారా తెలిపారు.

ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.

సోదర సోదరీమణుల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు.

మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

రాఖీ పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ఆత్మీయత, సోదరభావం పెంపొందాలని అన్నారు.

ప్రజలందరూ ఐకమత్యంతో, పరస్పర ప్రేమాభిమానాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అన్నాచెల్లెళ్ల బంధం మరింత బలపడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

మండల, జిల్లా ప్రజలందరికీ మరోసారి రాఖీ పండుగ శు భాకాంక్షలు మీడియా ద్వారాతెలిపారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.బీజేపీ పార్టీ జిల్లా నాయకులు మందా నరసింహ ముదిరాజ్ మండల, జిల్లా ప్రజలకు రాఖీ పండుగ సందర్భంగా హృదయపూర్వక శు భాకాంక్షలు మీడియా ద్వారా తెలిపారు.

సంగం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు.

ఈ పండుగ ప్రతి కుటుంబంలో ప్రేమ, ఆప్యాయతలు, ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు.

జిల్లా, మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.

ప్రతి ఇంటా సోదరభావం, ఐక్యత వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ రాఖీ పండుగ శుభాకాంక్షలు మీడియాతో తెలిపారు.

# ఒక కెమెరా 100 కళ్ళతో సమానం

- మాదాపూర్ గ్రామంలో 13 సీసీటీవీ కెమెరాల ప్రారంభం
- రోడ్ భద్రత నియమాలు పాటించాలి,
- గంజాయి కి దూరంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



**సికె న్యూస్.ప్రతినిధి.ఆదిలాబాద్ :** ఇచ్చోడ మండలం మాదాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన 13 సీసీటీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

యువత గంజాయికి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామంలో అన్ని మతాల ప్రజలు పరస్పరం సోదరభావంతో, ఐకమత్యంగా ఉంటూ శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని కోరారు.

కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్, గ్రామ సర్పంచ్ షేక్ ఇమ్రాన్, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.** బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏల చంద్రశేఖర్ రాష్ట్ర ప్రజలకు, జిల్లా ప్రజలకు రాఖీ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపారు.

ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక అని పేర్కొన్నారు.

ఈ పండుగ ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సోదరభావాన్ని నింపాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.

ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ రాఖీ పండుగ శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపారు.

## పక్కృతికే రాఖి ఇచ్చోడ మండలంలోని ముకూర..కె. లో పర్యావరణ రక్షబంధన్



**సి కె. న్యూస్ అదిలాబాద్ ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణ ఆదర్శంగా నిలిచే ఇచ్చోడ మండలంలోని ముక్కురాకే గ్రామంలో పచ్చని చెట్టుకు రాఖీ కట్టిన మహిళలు పర్యావరణ ప్రేమ చాటుకున్న గ్రామస్తులు రక్షబంధన్ వేడుకల్లో సరికొత్త స్ఫూర్తిని నింపారు తోబుట్టిన అన్నదమ్ములతోపాటు ప్రాణవాయులను ఇస్తూ జీవనాధారంగా నిలుస్తున్న చెట్టుకు రాఖీ కట్టిన గ్రామ మహిళలు తమ పర్యావరణ ప్రేమను చాటుకున్నారు

గతంలో నాటిన మొక్కలు నేడు రోడ్డు ఇరువైపులా పందిళ్ళ తిరిగి గ్రామానికి పచ్చదనం నింపాయి ఈ పచ్చదనాన్ని కాపాడుకోవడామీ. ధ్యేయంగా మహిళలు రక్ష సూత్రాలను కట్టి. వాటికి రక్షణగా నిలుస్తామని మహిళలు తీసుకున్నరు

## అరాచకాలు ఆపకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం: లింగాల కమల్ రాజు

- భట్టి ప్రోత్సాహంతో మట్టి మాఫియా కోట్లలో నడుస్తుంది
- పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తే,చిక్కులు తప్పవు
- అధికారులకు, పోలీసులకు ప్రజల తరపున రెఫరెండం ఇచ్చిన మాజీ జడ్పీ చైర్మన్,బీఆర్ఎస్ మధిర నియోజవర్గ ఇంచార్జ్





**మధిర ఆగస్టు 27(సికె న్యూస్) ప్రతినిధి**

మధిర నియోజకవర్గం మండలంలో కొనసాగుతున్న అక్రమాలు, అధికార పార్టీ నేతల దౌర్జన్యాలు, మట్టి అక్రమ రవాణా వంటి వ్యవహారాలను వెంటనే అరికట్టాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని జడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు హెచ్చరించారు. బోనకల్ మండల ముఖ్య నాయకులతో గురువారం జానికిపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.బోనకల్ మండలంలో భట్టి విక్రమార్క ప్రోత్సాహంతో మట్టి మాఫియా కోట్ల రూపాయల వ్యవహారంగా మారిందని కమల్ రాజు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా మట్టి తవ్వకాలు, తరలింపులు జరుగుతున్నా సంబంధిత అధికారులు, పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజల సంపదను కొంతమంది అక్రమార్కులు దోచుకుంటుంటే అధికార యంత్రాంగం,పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం సరికాదన్నారు.“మట్టి మాఫియాను వెంటనే అరికట్టాలి. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అధికార పార్టీ అండదండలతో అక్రమాలు కొనసాగితే ప్రజలను సమీకరించి కలిసొచ్చే పార్టీలతో పోరాటం తప్పదు” అని కమల్ రాజు స్పష్టం చేశారు.పోలీసులు..అధికార పార్టీ కార్యకర్తల మాదిరిగా వ్యవహరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కమల్ రాజు హెచ్చరించారు. పోలీసుల విధి ప్రజలందరికీ సమానంగా న్యాయం చేయడం, చట్టాన్ని కాపాడటమే తప్ప ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం కాదన్నారు“పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తే చిక్కులు తప్పవు. చట్టం ఎవరికీ చుట్టం కాదు. అధికారంలో ఉన్న పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం అనే విధానం కొనసాగితే ప్రజలు చూస్తూ ఊరుకోరు” అని ఆయన అన్నారు.ప్రతిపక్ష పార్టీకి చెందిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచిన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యానికి పాల్పడుతోందని కమల్ రాజు ఆరోపించారు. ప్రజలు తమ ఓటుతో ఎవరిని ఎన్నుకున్నారో ఆ ప్రజా తీర్పును గౌరవించకుండా అధికార పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులపై ఒత్తిళ్లు, వేధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.స్థానిక సంస్థల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని, ఎన్నికైన సర్పంచులు స్వేచ్ఛగా ప్రజలకు సేవ చేసే వాతావరణాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందని కమల్ రాజు విమర్శించారు. భట్టి విక్రమార్క గుడిలో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన హామీలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోయిందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో మళ్లీ విశ్వాసం పెరుగుతోందని కమల్ రాజు అన్నారు. “కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది. రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే” అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, ప్రస్తుత ప్రభుత్వ పనితీరుతో పోల్చుకుంటున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.“ఇది అధికారులకు, పోలీసులకు మేమిస్తున్న రెఫరెండం. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తారా? లేక అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గుతారా? అనేది తేల్చుకోవాలి. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలతో కలిసి ఉద్యమ బాట పడతాయి” అని కమల్ రాజు హెచ్చరించారు.బోనకల్ మండలంలో అక్రమాలు, మట్టి దందా, రాజకీయ వేధింపులు, దౌర్జన్యాలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే త్వరలోనే ఉద్యమ కార్యాచరణను ప్రకటించి ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలను,పోరాటాలను ఉధృతం చేస్తామని లింగాల కమల్ రాజు హెచ్చరించారు.

## వాల్మీకి బోయల వ్యాపార దుకాణా సముదాయాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని వాల్మీకి బోయలు ఆర్థిక స్వావలంబనకు తోడుపడేలా ఏర్పాటుచేసిన వ్యాపార దుకాణ సముదాయాల ప్రారంభోత్సవంలో పాల్గొని,వాల్మీకి చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం,బాసు హనుమంతు నాయుడు ని వాల్మీకి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు....

ఈ కార్యక్రమంలో అల్లపాడు ప్రతాప్,రామదాసు, ముని మౌర్య,శ్రీరాములు,రాముడు, డ్యామ్ శ్రీను,అరవిందు,రవి,కృష్ణ,రజినిబాబు,మద్దిలేటి, తిమ్మప్ప,మహేష్, లక్ష్మణ, రంగస్వామి,రాఘవేంద్ర, ఆంజనేయులు, నరసింహులు, గోవిందు, వీరేష్, మరియు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

## కల్వకుర్తి గురుకులంలో ఘనంగా రాఖీ పండగ వేడుకలు



**కల్వకుర్తి సీకే న్యూస్ ఆగస్టు 27:** పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకులంలో రాఖీ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులం ప్రిన్సిపాల్ మాధవి మేడం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు.

రాఖీ పండగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీక అని ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గురుకులంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు జరగడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏటీపీ ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. రాఖీ పండగ సందర్భంగా విద్యార్థులకు ప్రేమ, ఐక్యత, సోదరభావం వంటి విలువలను ఉపాధ్యాయులు వివరించారు.

## కంప్యూటర్ సైటు సిగ్నల్ రాకపోవడం వలన రైతులకు యూరియా అందియలేకపోయినా ఆఫీసర్, సిబ్బంది.

రైతులకు సర్ది చెప్పిన సీఈఓ మరియు సిబ్బంది.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న ఆరూరు గ్రామంలో పీఏసీఎస్ సెంటర్లో రైతులు యురియా కోసం స్లాట్ బుక్ చేసుకోగా నిన్న సెలవు రావడంతో ఈరోజు సైట్ సిగ్నల్ రాకపోవడంతో అధికారులు రైతులకు యూరియా అందించలేక పోయినారు, దీనిపైన రైతులు ఆందోళనకు దిగినారు.

రైతులు మాట్లాడుతూ మూడు రోజుల నుండి ఆఫీసు చుట్టూ తిరిగిన మాకు టైం కు యూరియా అందివ్వలేక పోతున్నారని మాట్లాడినారు.

ఆఫీస్ సిబ్బంది మాట్లాడుతూ యూరియా అందుబాటులో ఉన్నది కానీ సైట్ ఓపెన్ కావడం లేదు దీనివలన రైతులు ఆందోళన చెందినారని పై ఆఫీసర్ సీఈవో స్పందించి రైతులను సమన్వయంపరిచి స్లాట్ బుకింగ్ కోల్పోయిన రైతులు మళ్లీ స్లాట్ బుక్ చేసుకోగలరని యూరియా అందుబాటులో ఉన్నదని ఎవరు అధైర్యపడవద్దని ఆఫీస్ అధికారులు ఆఫీస్ సిబ్బంది రైతులతో మాట్లాడి సమన్వయం పరచడం జరిగిందని విలేకరుల సమావేశంలో తెలిపినారు ఈ కార్యక్రమంలో రైతులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డాక్టర్ నరేష్ జాదవ్ కృషి అభినందనీయం: మల్లెపూల సత్యనారాయణ



**సి కె న్యూస్ ప్రతినిధి అదిలాబాద్** బోథ్: ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ నరేష్ జాదవ్ గారు పార్టీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతంగా ముందు వైపీకు సాగుతోందని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారు అన్నారు.

బోథ్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, డాక్టర్ నరేష్ జాదవ్ గారు కార్యకర్తలందరినీ కలుపుకొని, సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు ఇస్తూ, యువతను పార్టీలో భాగస్వామ్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తున్నారని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో పార్టీని క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.

ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు.

పార్టీ కార్యాలయానికి స్థల సేకరణ విషయంలో ప్రభుత్వ పెద్దలతో సమన్వయం చేసి ముందుకు సాగడం అభినందనీయమన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, గ్రామాల అభివృద్ధి వంటి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లేందుకు కార్యకర్తలతో సంప్రదిస్తూ పనిచేస్తున్నారని తెలిపారు.ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధి విషయంలోనూ సంబంధిత ఇన్‌చార్జి, మున్సిపల్ చైర్మన్‌తో సమన్వయం చేసుకుంటూ అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.

“ఈరోజు ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా కనిపిస్తుందంటే దాని వెనుక డాక్టర్ నరేష్ జాదవ్ గారి కృషి ఎంతో ఉంది. పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని వారు అధ్యక్షులపై అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదు

## ఇల్లూరు గ్రామంలో అన్ని వీధుల్లో వర్షాకాల పారిశుద్ధ్య చర్యలు



**మధిర ఆగస్ట్ 27(సికె న్యూస్) ప్రతినిధి.** మధిర మండలం ఇల్లూరు గ్రామ పంచాయతీలో వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నారు. సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్, సున్నం కలిపి గ్రామంలోని అన్ని వీధుల్లో చల్లిస్తున్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపడుతూ, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారు.

# మోడీ సర్కారు మాటల సర్కార్

- రైతుల పై సవతి ప్రేమ
- ప్రజల ధనం కార్పొరేట్ బలం
- యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు. జాతీయ రహదారి పై ధర్నా రాస్తారోక్



**ఆగస్ట్ 27 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట పోలీస్ స్టేషన్ పరిదిలోని మాసాయిపేటలో యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాసాయిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జాతీయ రహదారి-44పై రైతులు ధర్నాకు దిగారు. ఫర్టిలైజర్ యాప్ను రద్దు చేసి పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యాప్లో నమోదు చేసిన గంటలోపే యూరియా స్టాక్ అయిపోయిందని, షాప్ యజమాని చెబుతున్నారని, సర్వర్ సమస్యలతో చదువురాని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కనీసం ఒకటి, రెండు యూరియా బస్తాలైనా దొరికేవని, ఇప్పుడు ఒక్క బస్తా యురియా దొరకడం లేదని పేర్కొన్నారు.విషయం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డీ సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి, త్వరలోనే యాప్ లో బుక్ చేసుకున్న ప్రతి ఒక్క రైతు కి యూరియా వచ్చేటట్లు చూస్తానని చెప్పడంతో రైతులు శాంతించి రాస్తారోకో విరమించారు..

## లింగాల కమల్ రాజు వ్యాఖ్యలు హాస్యాస్పదం, అధికారం కోల్పోయిన అక్కసుతోనే ఆరోపణలు - బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు




**మధిర ఆగస్టు 27(సికె న్యూస్) ప్రతినిధి**
బోనకల్: మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అధికారం కోల్పోయిన ఫ్రస్టేషన్ లో ఆయన నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.
బోనకల్ లో గురువారం ఆయన మాట్లాడుతూ...
“మట్టి మాఫియాకు మా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు ప్రోత్సహిస్తున్నారని చెప్పడం సిగ్గుచేటు. 10 ఏళ్లు మధిర నియోజకవర్గాన్ని, బోనకల్ మండలాన్ని మట్టి, ఇసుక మాఫియాకు అడ్డాగా మార్చింది బి ఆర్ ఎస్ నాయకులే. వాళ్ల హయాంలో జరిగిన అక్రమాలను ఇప్పుడు మా ప్రభుత్వం తవ్వి తీస్తుంటే, భయంతో మా నాయకుడిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు.
పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా పని చేస్తున్నారని బెదిరించడం మానుకోవాలి. నాడు మీరు పోలీస్ స్టేషన్లను బి ఆర్ ఎస్ ఆఫీసులుగా వాడుకున్నారు. నేడు పోలీసులు, అధికారులు చట్ట ప్రకారం, నిష్పక్షపాతంగా పని చేస్తున్నారు కాబట్టే మీ అక్రమాలకు అడ్డుకట్ట పడుతోంది.
సర్పంచ్ లను బెదిరిస్తున్నామని అంటున్నావు.. ప్రజలు మీ బి ఆర్ఎస్ ను నమ్మడం లేదు. గెలిచిన సర్పంచులు సైతం కెసిఆర్ దోపిడీ పాలనను చూసి, భట్టి నాయకత్వంలోని అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా కాంగ్రెస్ లోకి వస్తున్నారు. దాన్ని జీర్ణించుకోలేక దౌర్జన్యం అంటూ డ్రామాలు ఆడుతున్నారు.
6 గ్యారంటీల గురించి మాట్లాడే నైతిక హక్కు బి ఆర్ఎస్ కు లేదు. మేము ఇచ్చిన ప్రతి హామీని నిలబెడుతున్నాం. మహాలక్ష్మి, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు భరోసా, రుణమాఫీ చేసి చూపించాం. మీరు 10 ఏళ్లు ప్రజలను మోసం చేశారు.
కమల్ రాజు ఇదే నా హెచ్చరిక. రెఫరెండం ఇచ్చేది మీరు కాదు, ప్రజలు. వాళ్లు మీకు 2023లోనే రెఫరెండం ఇచ్చి ఇంట్లో కూర్చోబెట్టారు. మళ్లీ అబద్ధపు ఆరోపణలు చేస్తే, మీ హయాంలో జరిగిన భూ కబ్జాలు, మట్టి దందాల చిట్టాను ఆధారాలతో సహా బయట పెడతాం. బోనకల్ మండలంలో ఉద్యమం చేసేది మీరు కాదు, మీ అరాచకాలపై మేమే ఉద్యమం చేస్తాం.”

## ధర్మసాగర్ లో ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు జన్మదిన వేడుకలు




**సికే న్యూస్ ఆగస్టు 27 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**, ఏలూరు పీఠాధిపతి 61వ జన్మదినాన్ని ఘనంగా పోలుమారి ప్రవీణ్ ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం పోలుమారి ప్రవీణ్ ,పలుమారి చిరంజీవి మాట్లాడుతూ, ధర్మసాగర్ గ్రామ ముద్దుబిడ్డ ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావు 61వ సంవత్సర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు తల్లిదండ్రులఎడల గౌరవం, ప్రేమ చూపించి వారు చెప్పినట్లు విని విద్య నేర్చుకుని గురువుగా అభిషేకించబడి ఆంధ్ర ప్రదేశ్ లోని ఏలూరు పీఠాధిపతులుగా సేవ చేయడం మాకు ఎంతో గర్వం పడుతున్నాము, భగవంతుడు పొలిమేర జయ రావు గారికి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో యువకులు, పెద్దలు, , గ్రామ ప్రజలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ధర్మసాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం జారీ చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ









**మధిర ఆగస్టు 27(సికె న్యూస్) ప్రతినిధి**:మధిర నియోజకవర్గ ఎరుపాలెం మండలం తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం జారీ చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డు ల పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు తొండల గోపవరం గ్రామంలో చేపట్టడం జరిగింది
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ హాజరవగా గ్రామ సర్పంచ్ షేక్ కన్నశీసాహెబ్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ జిపిఓ షరీఫ్ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు
ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకునేందుకు పారదర్శకంగా ఉండాలని ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని ఈ రేషన్ కార్డులతో భవిష్యత్తులో ప్రజలు ఆదాయ సర్టిఫికెట్లు లేదా ఇతరత్రా అవసరాలకు ఈ గుర్తింపు కార్డును ఉపయోగించుకోవడానికి వీలుంటుందని అలాగే మోసాలకు అవకాశం ఉండని విధంగా క్యూఆర్ కోడ్ తో ముద్రించి ఇవ్వడం జరిగిందని గడచిన రెండున్నర సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలోసామాన్య ప్రజల నుండి ఉన్నత స్థాయి ప్రజలవరకు నాణ్యవంతమైన సౌకర్యవంతమైన పరిపాలన అందించుటకు కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క పౌరసరఫరాల మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, తొండల గోపవరం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసినారు
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు చేబ్రోలు కృష్ణ బోబ్బిళ్ళ వీర వెంకయ్య మేడేపల్లి భవాని శివకృష్ణ కాశిబోయిన అరుణా శేషు కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు సూర్యదేవర వెంకటేశ్వరరావు నరేడ్ల వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు నల్లమల బాబురావు గ్రామ పెద్దలు నల్లమల గాంధీ పారుపల్లి కోటయ్య కాశీబోయిన నరసింహారావు అధ్యక్షురాలు ఉష దూదేకుల జానీ గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు తొండల గోపారం గ్రామపంచాయతీలోతెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డు ల పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు తొండల గోపవరం గ్రామంలో చేపట్టడం జరిగింది
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ హాజరవగా గ్రామ సర్పంచ్ షేక్ కన్నశీసాహెబ్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ జిపిఓ షరీఫ్ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు
ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకునేందుకు పారదర్శకంగా ఉండాలని ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని ఈ రేషన్ కార్డులతో భవిష్యత్తులో ప్రజలు ఆదాయ సర్టిఫికెట్లు లేదా ఇతరత్రా అవసరాలకు ఈ గుర్తింపు కార్డును ఉపయోగించుకోవడానికి వీలుంటుందని అలాగే మోసాలకు అవకాశం ఉండని విధంగా క్యూఆర్ కోడ్ తో ముద్రించి ఇవ్వడం జరిగిందని గడచిన రెండున్నర సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలోసామాన్య ప్రజల నుండి ఉన్నత స్థాయి ప్రజలవరకు నాణ్యవంతమైన సౌకర్యవంతమైన పరిపాలన అందించుటకు కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలి ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కలి పౌరసరఫరాల మంత్రివర్యులు తొండల గోపవరం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసినారు
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు చేబ్రోలు కృష్ణ బోబ్బిళ్ళ వీర వెంకయ్య మేడేపల్లి భవాని శివకృష్ణ కాశిబోయిన అరుణా శేషు కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు సూర్యదేవర వెంకటేశ్వరరావు నరేడ్ల వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు నల్లమల బాబురావు గ్రామ పెద్దలు నల్లమల గాంధీ పారుపల్లి కోటయ్య కాశీబోయిన నరసింహారావు అధ్యక్షురాలు ఉష దూదేకుల జానీ గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## నీట్ (స్టేట్) లో 26 - 27వ ర్యాంక్ సాధించిన వైష్ణవి ని సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**సికె న్యూస్ నేరడిగొండ**నెరడిగొండ మండలంలోని ఇస్పూర్ గ్రామానికి చెందిన పెల్ల గణేష్ గారి కుమార్తె పెల్ల వైష్ణవి నీట్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రంలో 26వ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈరోజు వారి నివాసానికి వెళ్లి సన్మానించి అభినందించారు. చిన్న గ్రామాల నుంచి ఉత్తమ చదువులు చదివి ఊరు పెరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, సర్పంచ్ రమేష్, నాయకులు అనిల్ యాదవ్, దేవేందర్ రెడ్డి, సర్పంచ్ జీవన్, కృష్ణ యాదవ్, నజీర్, పవన్, తదితరులు ఉన్నారు

## ధర్మసాగర్ లో ఘనంగా ఏలూరు పీఠాధిపతి బిషప్ జయ రావు జన్మదిన వేడుకలు

**సీకే న్యూస్ ఆగస్టు 27 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయ రావు 61వ జన్మదినాన్ని పురస్కరించుకొని గంగారపు అజయ్ తన తండ్రి గంగారపు ఆదాం జ్ఞాపకార్థంగా వితంతువులందరికీ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించినారు, అజయ్ మాట్లాడుతూ మా నాన్నగారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని కోరారు.



## SIR కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
గద్వాల: గద్వాల పట్టణంలోని 32, 33వ వార్డుల పరిధిలోని చింతలపేట మెట్టు వద్ద నిర్వహించిన ాҲ= (ాజూవఎఖ్ఖుశ్రీ ҳత్వఅంఱజవ =వజఱంఱశీఅ) కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ాҲజజ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, ఱజజ అధ్యక్షులు
రాజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
కార్యక్రమంలో దీూా, దీూా, ఎ=ూా లను శాలువాలతో సత్కరించి అభినందించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్..
మాట్లాడుతూ.. ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, బూత్ స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని, ఓటరు జాబితాలో పేర్లు, వివరాలను పరిశీలించుకుని అవసరమైన సవరణలు చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమానికి స్థానికద ముత్యాల రవి.
ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దీూా, దీూా, ఎ=ూాలు మరియు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ధర్మసాగర్ లో ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు జన్మదిన వేడుకలు.



**సి కె న్యూస్ ఆగస్టు 27 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**ఏలూరు పీఠాధిపతి 61వ జన్మదినాన్ని పోలుమారి యోబు కుటుంబ సభ్యులు రోమన్ క్యాథలిక్ చర్చ్ పునీత అంతోని వారి దేవాలయంలో దివ్య బలి పూజ ఏర్పాటు చేశారు.రెవరెండ్ ఫాదర్ పొలిమారి సురేష్, రెవరెండ్ ఫాదర్ మాచర్ల నవీన్ వివిధ విచారణ గురువులు, ధర్మసాగర్ విచారణ గురువు జోజి బాబు పాల్గొని పూజా కార్యక్రమాన్ని ప్రారంభించినారు.రెవరెండ్ ఫాదర్ పొలిమేర సురేష్, రెవరెండ్ ఫాదర్ మాచర్ల నవీన్ దైవ క్రైస్తవ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఏలూరు పీఠాధిపతి తండ్రి పొలిమేర జయ రావు 61వ జన్మదినాన్ని మనం కొనియాడడం ఎంతో గర్వకారణం, ఆ తండ్రి బిషప్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచినారు.పొలిమేర జయరావు తల్లిదండ్రి చెప్పిన మాటలను తూచా తప్పకుండా పాటించి, తల్లిదండ్రులు అడుగుజాడల్లో చిన్నప్పటినుండి నడిచి, తల్లిదండ్రుల పెంపకం దైవ మార్గంలో పాల్గొని, ఉన్నతమైన విద్యను అభ్యసించి, క్రైస్తవ గురువుగా ఎన్నికై, ఏలూరు పీఠాధిపతి అవ్వడం ఎంతో మనకు ఆనందదాయకం.ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలను దైవభక్తి మార్గంలో నడిపించాలి, మరిన్ని ఉన్నతమైన పదవులు బిషప్ పొలిమేర జయరావు పొందాలి ,ఇటువంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని , ఆ దేవాది దేవుని ఆశీర్వాదములు కుమ్మరించాలని, అతను ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.తదనంతరం గురువులు, కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసినారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, గాయక బృందం ,వివిధ గ్రామల ప్రజలు, పంతులు గంగారపు కమలాకర్, ధర్మసాగర్ సంఘ వార్డు పెద్దలు, బంధువులు పాల్గొన్నారు.

## మహంకాళి ఆలయ వైస్ చైర్మన్ ను ప్రధాన కార్యదర్శి నీ సత్కరించిన ఎమ్మెల్యే



**ఆగస్ట్ 27 సీ కే న్యూస్ చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ మహంకాళి దేవాలయ కార్యవర్గంలోనీ వైస్ ప్రెసిడెంట్ ఎన్నికైన గుండ్ల సంపత్, ప్రధాన కార్యదర్శిగా పులబోయినా రవి లను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ ఆఫీస్ లో శాలువతో సన్మానించారు.ఈ ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడుతూ, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలని అయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, నాయకులు డిష్ రాజు, ఐడియా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేపై బెల్ట్ షాపులు నిషేధించాలి హైవే పై ట్రాఫిక్ నిలిపితే కఠిన చర్యలు

ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు తప్పనిసరి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** నేషనల్ హైవేపై ఉన్న బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమంగా మద్యం విక్రయించే దుకాణాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటా అన్ని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు గరిడేపల్లి మండల కేంద్రంలోని నేషనల్ హైవే వెంట ఉన్న బెల్ట్ షాపులు, హోటళ్లు, కిరాణా దుకాణాల యజమానులను గరిడేపల్లి ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేషనల్ హైవే వెంట ఉన్న ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దుకాణాల వద్ద జరిగే ప్రతి కార్యకలాపం నిఘాలో ఉండేలా కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను మరింత పెంచవచ్చని తెలిపారు. దుకాణ యజమానులు పోలీసులకు సహకరించి, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదని సూచించారు.అదేవిధంగా నేషనల్ హైవేపై వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని ఎస్సై హెచ్చరించారు. ముఖ్యంగా హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల ముందు వాహనాలను రోడ్డుపై నిలిపివేయడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉంటుందని తెలిపారు. హైవేపై ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు.నేషనల్ హైవేపై ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. హైవేపై వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు" అని ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు.బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలినేషనల్ హైవే పరిధిలో అనుమతులు లేకుండా మద్యం విక్రయించే బెల్ట్ షాపులను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. హైవే వెంట బెల్ట్ షాపుల నిర్వహణతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పోలీసులు నిర్వహించిన కౌన్సెలింగ్‌తో పాటు నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిరంతర నిఘా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు. నేషనల్ హైవే భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులతో పాటు వ్యాపారులు, వాహనదారులు, ప్రజలు సహకరించాలని ఎస్సై సూచించారు.

## దోమల బెడదకు చెక్... నీలిపల్లి లో స్ప్రే చేసిన.

సర్పంచ్ డీకే శ్రీదేవి ఆంజనేయులు.



**మల్దకల్ ఆగస్టు 27:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామస్తుల ఆరోగ్యాన్ని కాపాడడమే ధ్యేయంగా నీలిపల్లి గ్రామంలో గురువారం దోమల నివారణ మందు (ఫాగింగ్) స్ప్రే చేసే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ డీకే శ్రీదేవి ఆంజనేయులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని స్వయంగా ముందుండి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని అన్ని వీధులు, మురికి కాలువలలో దోమల మందును స్ప్రే చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, దోమల ఉధృతిని తగ్గించేందుకు పంచాయతీ సిబ్బందితో నిరంతరం పారిశుధ్య పనులు చేయిస్తున్నామని, ప్రజలు కూడా సమన్వయం చేసుకొని గ్రామ ఆరోగ్య రక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పోలీసు-ప్రజల సత్సంబంధాల బలోపేతమే లక్ష్యం



- ఇచ్చోడ మండలం దాబా బి గ్రామంలో 'పోలీసులు మీకోసం' కార్యక్రమం
- గంజాయి, గుడుంబాపై ఉక్కుపాదం.. సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలి
- రోడ్డు భద్రతపై అవగాహన.. హెల్మెట్‌తో ప్రమాదాల శాతం తగ్గే అవకాశం
- మహిళలు, బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన.. ఉచిత వైద్య శిబిరం నిర్వహణ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సికె..న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్:**ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం, గ్రామాల్లో పోలీసు-ప్రజల సత్సంబంధాలను బలోపేతం చేయడం, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో భాగంగా గురువారం ఇచ్చోడ మండలం దాబా బి గ్రామంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం, ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ సభ్యులు ఆదివాసి సంస్కృతి మరియు డప్పు వాయిద్యాలు నడుమ జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. మొదటగా గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి, పోలీసు మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల భద్రత, ఆరోగ్యం, విద్య, యువత భవిష్యత్తు కోసం పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రామస్తులు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గంజాయి, గుడుంబా, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నా, విక్రయిస్తున్నా లేదా మాదకద్రవ్యాల వినియోగానికి పాల్పడుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయికి దూరంగా ఉండాలని యువతకు సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులు, యువతలో అవగాహన పెంచాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు గంజాయి పండించిన రైతుల కు ప్రభుత్వ పథకాలు వర్తించకుండా సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు.

అలాగే సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరించిన జిల్లా ఎస్పీ, గ్రామాల్లో సీసీటీవీల ఏర్పాటుతో నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను గుర్తించడం సులభమవుతుందని అన్నారు. గ్రామ భద్రతలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలు వీటి ఏర్పాటుకు ముందుకు రావాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, నంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించకూడదని సూచించారు. దొంగిలించబడిన వాహనాలను కొనుగోలు చేయడం లేదా ఉపయోగించడం కూడా నేరమేనని తెలిపారు. వాహనం కొనుగోలు చేసే సమయంలో ఆర్సీ, ఇన్సూరెన్స్, ఇతర సంబంధిత పత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, వాహనం వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. హెల్మెట్ వినియోగంతో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని, జిల్లాలో హెల్మెట్ వినియోగం పెరగడంతో, రోడ్డు భద్రతా నియమాలు పాటించడంతో ప్రమాదాలు సుమారు 25 శాతం వరకు తగ్గినట్లు తెలిపారు. కుటుంబాల్లో మహిళలు కూడా తమ భర్తలు, పిల్లలు హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు 10 హెల్మెట్లను పంపిణీ చేశారు. ఇచ్చోడ విద్యాలయ పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఆకట్టుకునే విధంగా స్కిట్ ద్వారా రోడ్డు భద్రత, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వంటి అంశాలపై సందేశాన్ని అందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను పెంపొందించుకోవాలని ఎస్పీ సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. వైద్యులు మహిళలు, బాలికలకు సంబంధించిన రుతుస్రావం, రక్తహీనత (లో బ్లడ్/అనీమియా) వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా డెంగ్యూ, మలేరియా నివారణ, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి సమస్యలతో బాధపడేవారికి అవసరమైన చోట ఉచిత కంటి శస్త్రచికిత్స వంటి వైద్య సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, జొన్నలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఆహారంలో భాగంగా చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే నకిలీ బాబాలు, మోసగాళ్ల మాటలను నమ్మి ప్రజలు డబ్బులు కోల్పోవద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసపూరిత కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

పాఠశాల విద్యార్థులు జిల్లా ఎస్పీకి రాఖీని కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడా సీఐ కె నరేష్ కుమార్, గ్రామ సర్పంచ్ ఈశ్వర్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, ఆదిలాబాద్ ప్రైవేట్ వైద్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, మహిళలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య కుమార్తె వివాహ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, మండల టీడీపీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, సీనియర్ బీజేపీ నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, కిలారి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు అండగా ఉచిత కోచింగ్ : ఎమ్మెల్యే జీఎంఆర్

**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా**

దేవరకద్ర నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు అండగా నిలిచి, ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తామని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) తెలిపారు.

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో జీఎంఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్స్ తదితర ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతీ యువకుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత ఆర్థిక ఇబ్బందుల కారణంగా హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి కోచింగ్ తీసుకోలేని పరిస్థితి ఉందన్నారు. అందుకే నియోజకవర్గంలోని కొత్తకోట, దేవరకద్రలో ఉచిత కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నిపుణులైన ట్రైనర్ల ద్వారా శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్, అవసరమైన మార్గదర్శకత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చన్నారు.



పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవకాశాలను కోల్పోకుండా చేయడమే జీఎంఆర్ సేవా సమితి లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులోనూ యువత కోసం మరిన్ని కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు.

కార్యక్రమంలో శిక్షణ నిపుణులు, ట్రైనర్లు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

అనంతరం కొత్తకోటలోని శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.

## వర్షాల నేపథ్యంలో తిరుమలాపురం పాఠశాలలో పారిశుధ్య చర్యలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా అక్కడక్కడ నీరు నిలిచింది. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాల ఆవరణలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుధ్య చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాఠశాలను సందర్శించి ఆవరణ, వాటర్ ట్యాంక్, బోరు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రధానోపాధ్యాయురాలు స్వాతి మేడంను అడిగి తెలుసుకున్నారు.వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను ఎప్పటికప్పుడు గుర్తించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.**లింగరాజుపల్లి గ్రామ ప్రజలందరికీ సర్పంచి బొడిగ లింగస్వామి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

గ్రామ ప్రజల సహకారంతో లింగరాజుపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సర్పంచి బొడిగ లింగస్వామి ఆకాంక్షించారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.**జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం రాఖీ పండుగ సందర్భంగా గ్రామ, మండల ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

వరికుప్పల మల్లేశం మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ప్రతి సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం మరింత బలపడాలని కోరుకున్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అభిలషించారు.

ఈ రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఘనంగా జరుపుకోవాలని వరికుప్పల మల్లేశం కోరారు.

# ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల పాదయాత్ర




- హామీలు అమలు చేయాలని డిమాండ్..
- కల్లూరుకు చేరుకున్న టిడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులే నేడు తమ హక్కుల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర గురువారం సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లూరు చేరుకున్న జర్నలిస్టుల పాదయాత్రకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. జర్నలిస్టులను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం మండల కేంద్రం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు జర్నలిస్టులు పాదయాత్ర నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేసి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని బహిరంగంగా హామీలు ఇచ్చి మూడేళ్లుగా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి జర్నలిస్టుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే జర్నలిస్టులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ఇళ్ల స్థలాలు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పొట్రు అర్జున్‌రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్టా అజయ్‌బాబు, లక్కినేని రఘు, మేకల కృష్ణ, కనపర్తి రాజ్ కుమార్, బాణోత్ క్రిష్ణ, రామకృష్ణ, జనసేన నాయకులు తాళ్ళూరి నర్సింహారావు, సాయి కాంగ్రెస్ నాయకులు షేక్ ఉస్మాన్, ఉబ్బన రాంబాబు, సీఐటీయూ నాయకుడు వెంకటేశ్వరరావు జర్నలిస్టు లను ఉద్దేశించి మాట్లాడారు. పాదయాత్రలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బి.రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, టిబిజేఏ జిల్లా కార్యదర్శి మానుకొండ రవికిరణ్, అయ్యప్ప, బాలు, నలబోల మధుశ్రీ, టి.ఎస్.చక్రవర్తి, మారెడ్డి నాగేందర్‌రెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, భూక్య గణేష్, అర్షద్, గంగుల గోపి, మందా శరత్, చిర్రా పవన్, పెరుమాళ్లపల్లి నాగార్జున, రాజేష్ రెడ్డి, మోహన్, జిల్లేళ్ళ మహేష్, అశోక్, బాజీ, గంగాదర్, సుధాకర్, డేవిడ్ రాజ్, సాంబశివరావు, మల్లయ్య, రామకృష్ణ, పుల్లయ్య, గోపి, శంకర్, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కూర్ గ్రామంలో ఘనంగా రెండో విడత ఎస్ఆర్ గ్రామసభ సర్పంచ్ పి.వినోద్ కుమార్...



**మల్దకల్ ఆగస్టు 27:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎల్కూర్ గ్రామంలో రెండో విడత ఎస్ఆర్ గ్రామసభను అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈసభకు గ్రామ సర్పంచ్ పి.వినోద్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభలో చర్చించిన ముఖ్యమైన అంశాలు మౌలిక వసతుల కల్పన గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, మరియు వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేకంగా చర్చించారు. తాగునీటి సమస్య గ్రామస్థులకు తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తీర్మానించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఆదేశించారు. ప్రజా భాగస్వామ్యం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పంచాయతీ పాలకవర్గానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొని తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలన్నింటినీ విడతల వారీగా పరిష్కరిస్తామని సర్పంచ్ పి.వినోద్ కుమార్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీపీ శిరీష

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు రాణి శివకుమార్
- నూతన వధూవరులకు డీసీపీ శిరీష శుభాకాంక్షలు



**షాద్నగర్ నియోజకవర్గం సీకే న్యూస్ ప్రతినెను ఆగస్టు 27**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు రాణి, శివకుమార్ నూతన వధూవరులను డీసీపీ శిరీష అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. వేడుకల్లో ఏసీపీ లక్ష్మీనారాయణ, కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి, పట్టణ సీఐ సీతారాం, నందిగామ సిఐ వీరబాబు, కేశంపేట సిఐ నరహరి, రూరల్ సీఐ శ్రీనివాస్, సిఐలు నరసయ్య, విజయ్ కుమార్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

## భూతగాదాలతో దాయిదుల మధ్య ఘర్షణ...

నరసింహులు పై దాడి.. తీవ్ర గాయాలు...



**మల్దకల్ ఆగస్టు 27:** జోగులంబ గద్వాల జిల్లా?మాల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామంలో చోటుచేసుకున్న భూతగాదాల దాడి ఘటనపై మాల్దకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసు వివరాల ప్రకారం.. ఉలిగేపల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు శ్రీ కురువ నర్సింహులు (38, వ్యవసాయం) మరియు వారి బంధువులైన నిందితులు కురువ తిరుమలేష్, కురువ నర్సింహులు, కురువ జయన్నల మధ్య కొంతకాలంగా భూ వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో 26.08.2026 రాత్రి 20:00 గంటల సమయంలో ఫిర్యాదుదారుడు భూ సమస్యపై మాట్లాడేందుకు కురువ జయన్న ఇంటికి వెళ్లగా, నిందితులు అతనితో గొడవకు దిగి బూతులు తిడుతూ చంపుతామని బెదిరించారు. అంతేకాకుండా కురువ తిరుమలేష్ కర్రతో తలపై, కురువ నర్సింహులు కర్రతో వీపుపై కొట్టగా, కురువ జయన్న చేతులతో దాడి చేసి గాయపరిచారు. తీవ్రంగా గాయపడిన బాధితుడిని అతని భార్య చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు 27.08.2026 న మధ్యాహ్నం 14:10 గంటలకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## జర్నలిస్టుల జాగ కోసం జిల్లాను కదిలిస్తున్న ఖదీర్

**జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా.. పోరాటం**

**కలం యోధుల సొంతింటి కల కోసం..ఉద్యమ బాట**

**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఆగస్టు 27 2026:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఖదీర్ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనే డిమాండ్‌ను బలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల్లో పాదయాత్రలు నిర్వహిస్తూ జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకువస్తున్నారు.

ప్రజల సమస్యలను నిత్యం వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు తమ సొంత సమస్యల విషయంలో మాత్రం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఖదీర్ పేర్కొంటున్నారు. సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న అనేకమంది జర్నలిస్టులకు సొంత ఇల్లు, ఇంటి స్థలం లేకపోవడం బాధాకరమని, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనే డిమాండ్‌తో మండలాల వారీగా పాదయాత్రలకు శ్రీకారం చుట్టారు. పాదయాత్ర ద్వారా స్థానిక జర్నలిస్టులను సమీకరిస్తూ, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

**కలం సైన్యానికి అండగా..**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కేవలం సమావేశాలు, వినతిపత్రాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో ఉద్యమ రూపంలో తీసుకెళ్లడమే ఖదీర్ లక్ష్యంగా కనిపిస్తోంది. జిల్లాలోని మారుమూల మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పాదయాత్రలను వేదికగా చేసుకుంటున్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య ఒక్కరి సమస్య కాదని, ఇది మొత్తం జర్నలిస్టు సమాజానికి సంబంధించిన అంశమని ఆయన పేర్కొంటున్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ




న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు.

**ఐక్యతే బలం..**

ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల జర్నలిస్టులను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఖదీర్ చేస్తున్న ప్రయత్నాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మండలాల వారీగా నిర్వహిస్తున్న పాదయాత్రల్లో జర్నలిస్టులు పాల్గొంటూ తమ డిమాండ్‌ను బలంగా వినిపిస్తున్నారు.

ప్రజల గొంతుకగా నిలిచే జర్నలిస్టుల జీవితాల్లోనూ వెలుగులు నింపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం ద్వారా ప్రభుత్వం వారికి భరోసా కల్పించాలని ఖదీర్ కోరుతున్నారు.

"ప్రజల కోసం కలం.. జర్నలిస్టుల కోసం ఉద్యమం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఖదీర్.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల డిమాండ్‌ను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించేందుకు సిద్ధమవుతున్నారు.

## షాద్‌నగర్‌లో ఘనంగా ఖేలో ఇండియా సంవాద్

**ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**విశిష్ట అతిథులుగా షాద్ నగర్ బిజెపి నేతలు**

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 27:** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలం సింబయోసిస్ సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ స్టడీస్ క్యాంపస్‌లో నిర్వహించిన 'ఖేలో ఇండియా సంవాద్ -- ఖేల్ కీ బాత్ పీఎం కే సాత్' కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, ముస్కాన్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. దేశంలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రధాని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా ఒక అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. యువత క్రీడా రంగంలో రాణించడం ద్వారా ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ నిర్వహిస్తున్నట్లు డీకే అరుణ తెలిపారు. ఇందులో భాగంగా ఇటీవల మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఖేల్ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. యువతను క్రీడల వైపు మరింతగా ప్రోత్సహించేందుకు ఖేల్ మహోత్సవ్‌లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు. క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎంపీ డీకే అరుణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కకునూరు వెంకటేష్ గుప్తా, చెంది మహేందర్ రెడ్డి, ముచర్లపల్లి జనార్దన్ రెడ్డి, కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వంశీకృష్ణ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర నాయకులు : వాకిటి అనంతరెడ్డి.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన సాంబయ్య చారి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములకొండ గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి, వేములకొండ ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్, మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త అనంత చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరస్తు.. శుభమస్తు అంటూ నూతన వధూవరులకు సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి





**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 27 :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మల్లికా గార్డెన్‌లో జరిగిన షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్--అనురాధ దంపతుల మేనకోడలు రాణి--శివకుమార్ వివాహ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబంలో వివాహ వేడుక జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇటీవల ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు సీఎం స్వయంగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిమానులు పెద్ద సంఖ్యలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు ఉత్సాహం చూపారు. సీఎం రేవంత్ రెడ్డి వారందరినీ ఆప్యాయంగా పలకరించి, కరచాలనం చేశారు. నూతన వధూవరులు రాణి--శివకుమార్‌తో పాటు వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా శుభాకాంక్షలు తెలియజేసి, వారితో కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో స్థానిక సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వివాహా వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఆర్ కన్వెన్షన్ హాల్ నందు దయాకర్ రెడ్డి వెడ్స్ రజిత రెడ్డి మరియు వనపర్తి జిల్లా కేంద్రంలో పద్మావతి శ్రీనివాస కళ్యాణ మండపం నందు చంద్రకాంత్ గౌడ్ వెడ్స్ సింధు ల వివాహా వేడుకలకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు ....

వీరి వెంట,అల్లపాడు ప్రతాప్,ముని చంద్ర గౌడ్,రాముడు,శ్రీరాములు,ముని మౌర్య, డ్యామ్ శ్రీను, మద్దిలేటి,అరవిందు,రాము, నరసింహులు, మోహన్, భాస్కర్,మరియు నాయకులు తదితరులు ఉన్నారు...

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

ఈరోజు హైదరాబాద్ నందు నియో కన్వెన్స్ హాల్, శంకర్ పల్లి లో కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి కుమారుడు జానక్ దత్త రెడ్డి వెడ్స్ హంశిని శ్రీయ వివాహం నూతన వధూవరులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అక్షంత వేసి ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యాలతో కళకళలాడాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్దకల్ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరయ్యారు. మల్దకల్ మండలం కేంద్రం చెందిన మోనేష్ చారి కు మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే తనయుడు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే తనయుడు కానుకను అందజేశారు . ఎమ్మెల్యే తనయుడు కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్ట్ సుభాన్, సర్పంచ్ చిట్టెమ్మ, సర్పంచ్ యాకోబు, నాయకులు అజయ్ కురుమన్న, వెంకటన్న, జంబు వెంకటేష్, నరేందర్, మధు నాయకి, తిమ్మరాజు, పరశురాముడు, తిమ్మప్ప, బద్రి , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, నిజాయితీ,నిబద్ధతకు మారుపేరు తట్టేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం కే.జోజప్ప



- అంకితభావంతో ఆదర్శంగా నిలిచిన కే.జోజప్ప
- తట్టేపల్లి కాంప్లెక్స్ పరిధిలోని 14 పాఠశాలల సమన్వయంలో సమర్థవంతమైన సేవలు
- విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా పనిచేశారు
- కే.జోజప్పకు ఘనంగా వీడ్కోలు.. ఘన సన్మానం
- స్వచ్ఛంద ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సన్మానం

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 27:**క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధత, సమయపాలనకు తట్టేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం కోయ జోజప్ప మారుపేరుగా నిలిచారని పెద్దేముల్ మండల ఎంఈఓ పి.నర్సింగ్‌రావు అన్నారు.గురువారం పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో సీనియర్ స్కూల్ అసిస్టెంట్ కవిత అధ్యక్షతన తట్టేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం కే.జోజప్ప స్వచ్ఛంద ఉద్యోగ విరమణ అభినందన సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ

పి.నర్సింగ్‌రావుతో పాటు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ..

కోయ జోజప్ప తట్టేపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎంగా, అనంతరం తట్టేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎంగా సమర్థవంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు.నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన వంటి అంశాల్లో నిక్కచ్చిగా ఉంటూ, అంకితభావంతో పనిచేసి ఇతర నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.

ఇంకా సుమారు 3 సంవత్సరాల సర్వీసు ఉన్నప్పటికీ కుటుంబ కారణాల వల్ల స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేస్తున్నారని తెలిపారు.పెద్దేముల్ మండలంలోని కాంప్లెక్స్ హెచ్ఎంలలో సానుకూల దృక్పథంతో ఆలోచించే వ్యక్తిగా కే.జోజప్పకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.తట్టేపల్లి కాంప్లెక్స్ పరిధిలోని 14 పాఠశాలలను సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు నడిపించడంలో ఆయన కీలకపాత్ర పోషించారని చెప్పారు.

'పని చేయమని చెప్పేవాడే ఉపాధ్యాయుడు కాదని తానే ముందుండి పనిచేసేవాడే నిజమైన ఉపాధ్యాయుడని' కే.జోజప్ప నిరూపించారని అన్నారు.తన ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను, శిష్యులను మంచి మార్గంలో నడిపించి, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

### ఉద్యోగం జీవితంలో ఒక భాగం మాత్రమే

స్వచ్ఛంద ఉద్యోగ విరమణ సందర్భంగా తట్టేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం కే.జోజప్ప మాట్లాడుతూ ....

తన ఉద్యోగ జీవితంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ధర్మన్నగూడలో తొలిసారిగా నవంబర్ 13, 2000వ సంవత్సరంలో ఎస్జిటిగా ఉద్యోగంలో చేరడం జరిగిందని అన్నారు.అనంతరం 2002లో పూడూరులో హెచ్ఎంగా పనిచేశానని చెప్పారు. తదుపరి నాదర్ గుల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదిన్నరెండ్లుగా స్కూల్ అసిస్టెంట్‌గా, అనంతరం చిలకనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహించినట్లు వివరించారు.

2024 జూన్ 13న సాధారణ బదిలీల్లో భాగంగా కర్ణాటక సరిహద్దులో ఉన్న పెద్దేముల్ మండలం తట్టేపల్లి ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చానని తెలిపారు. తనకు జీవితంలో అడవిలో, ప్రకృతికి దగ్గరగా కొన్ని రోజులు జీవించాలనే కోరిక ఉండేదని, తట్టేపల్లి పాఠశాలలో చేరిన తర్వాత ప్రకృతి మధ్యలో విధులు నిర్వహించే అవకాశం రావడంతో తనకు ఆ కోరిక నెరవేరిందన్నారు.తట్టేపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు,పెద్దేముల్ మండలంలో విద్యాశాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తనకు అన్ని విధాలుగా సహకరించారని, తాను ఏ పని చెప్పినా ఎవరూ కాదనలేదని అన్నారు. 13 మంది ఉపాధ్యాయులతో పాటు 14 పాఠశాలలతో కూడిన తట్టేపల్లి కాంప్లెక్స్‌ను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంలో అందరి సహకారం ఎంతో ఉందని తెలిపారు.తట్టేపల్లి ఉన్నత పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులు ఉన్నారని,ఆ విద్యార్థుల భవిష్యత్తే ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల అసలు బాధ్యత అని అన్నారు.విద్యార్థుల అభివృద్ధిని తమ భవిష్యత్తుగా భావించి ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తట్టేపల్లి గ్రామస్తులు పాఠశాలకు అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

"జీవితంలో ఉద్యోగం ఒక భాగం మాత్రమే.. జీవితమే ఉద్యోగం కాదు" అని జోజప్ప అన్నారు.తాను సుమారు తొమ్మిదేళ్లు ప్రైవేట్ పాఠశాలల్లో, 26 సంవత్సరాలు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేశానని తెలిపారు.ప్రస్తుతం కొన్ని కారణాల వల్ల మరో రంగంలో పనిచేయాలని నిర్ణయించుకున్నందున స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులంతా సమన్వయంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ప్రస్తుతం విద్యా శాఖలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తు మన భవిష్యత్తుగా భావించి పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. తన జీవితంలో ఇంత గొప్పగా విజయాలు సాధించడానికి తన కుటుంబ సభ్యుల, స్నేహితుల, ఎక్కడ పని చేసిన కూడా అక్కడ సహకరించిన ప్రతి ఉపాధ్యాయునికి, సిబ్బందికి, పెద్దేముల్ మండలం లో ఉన్న ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కోయ జోజప్ప ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

### ఘనంగా సన్మానం

అనంతరం తట్టేపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం జోజప్పను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించింది.పీఆర్టీయూ, తపస్, టీఎస్‌యూటీఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంఘ నాయకులు కూడా జోజప్పను సత్కరించారు.తట్టేపల్లి గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జోజప్పను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తట్టేపల్లి గ్రామ సర్పంచ్ నారాయణ గౌడ్, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ జాదవ్ సీతాబాయి,పెద్దేముల్ మండల ఎంఈఓ నర్సింగ్ రావు, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్, తట్టేపల్లి ఉన్నత పాఠశాల సీనియర్ స్కూల్ అసిస్టెంట్ కవిత, ఆయా కాంప్లెక్స్ ల హెచ్ఎంలు శివకుమార్, సునీత,పీఆర్టీయూ పెద్దేముల్ మండల అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోబ్ర్యా నాయక్, తపస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గాజుల బస్వరాజ్, మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్, కార్యదర్శి అనిల్ కుమార్, టీఎస్ యూటిఎఫ్ మండల అధ్యక్షుడు పాండురంగం, బండమీదిపల్లి,అడికిచర్ల ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు శంకర్,వీరేశం, తట్టేపల్లి గ్రామ పెద్దలు కే.గోపాల్, జగన్, శంకర్ నాయక్, తట్టేపల్లి కే. నర్సింహులు, డీలర్ అంజయ్య, కిష్టప్ప, అంజప్ప, తట్టెపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్ భాగ్యలక్ష్మి, నరేష్,విజయ్ కుమార్,పాండరప్ప ప్రభాకర్ , భీమయ్య,సుజాత,జగదాంబ,మంజుల రాజు, పీఈటీ ప్రమోద్ కుమార్, పాఠశాల విద్యార్థులు,తల్లిదండ్రులు,కే.జోజప్ప ఆత్మీయ మిత్రబృందం, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కర్క్యాలలో సీజ్ చేసిన ఇసుకకు వేలం

**రూ.3,88,900లకు 22 కుప్పల విక్రయం**

**సి కే న్యూస్,తొర్రూరు :** తొర్రూరు మండలం కర్క్యాల గ్రామంలో అధికారులు సీజ్ చేసిన ఇసుక కుప్పలకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలం పాటకు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ఆసక్తిగా హాజరయ్యారు. మొత్తం 27 మంది వేలం పాటలో పాల్గొన్నారు. తొర్రూరు తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం ప్రక్రియలో సీజ్ చేసిన ఇసుకను మొత్తం 22 కుప్పలుగా విభజించి వేలం వేశారు. వేలంలో పాల్గొన్న వారిలో 22 మంది ఒక్కో ఇసుక కుప్ప



చొప్పున దక్కించుకున్నారు. పోటీ వాతావరణంలో జరిగిన వేలం ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ.3,88,900 ఆదాయం సమకూరింది. ఇసుక అక్రమ రవాణా, అనుమతులు లేకుండా నిల్వ చేయడం వంటి చర్యలపై అధికారులు చేపట్టిన చర్యల్లో భాగంగా సీజ్ చేసిన ఇసుకకు నిబంధనల మేరకు వేలం నిర్వహించినట్లు తహసీల్దార్ గడిల శ్రీనివాస్ వెల్లడించారు. వేలం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాకు జమ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు వేలం వివరాలను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని తొర్రూరు తహసీల్దార్ కోరారు.

## అమ్మవారి కృపతో అందరి జీవితాలు ఆనందమయం కావాలి

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**ఇప్పలపల్లి గ్రామంలో మైసమ్మ బోనాల మహోత్సవం**

**హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**షాద్నగర్ నియోజకవర్గం సీ కే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 27:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో జరుగుతున్న మైసమ్మ బోనాల మహోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపతో అందరి జీవితాలు ఆనందమయం కావాలని,అమ్మవారి చల్లని చూపు మనందరిపై సదా ఉండాలని, ప్రతి ఒక్కరి ఇంటా సరికొత్త వెలుగులు నిండాలని,అందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాని అకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి సర్పంచ్ మంద మంజుల జంగయ్య,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,లింగందాన సర్పంచ్ నాగిల వెంకట్,కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,మాజీ సర్పంచులు ఆంజనేయులు యాదవ్,తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్లు సహాదేవ్,నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- దుగ్గాపూర్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ నర్సింగ్ రావు
- పత్రికల్లో వచ్చిన కథనాలపై ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులతో వివరణ సేకరణ
- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి
- విధుల వేళల్లో బయటకు వెళ్తే కఠిన చర్యలు తప్పవు
- పెద్దేముల్ మండల ఎంఈఓ నర్సింగ్ రావు

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 27:**వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల పరిధిలోని దుగ్గాపూర్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి పి.నర్సింగ్‌రావు గురువారం సందర్శించి తనిఖీ చేశారు.ఇటీవల వివిధ దినపత్రికల్లో ప్రచురితమైన కథనాల నేపథ్యంలో పాఠశాలను సందర్శించిన ఎంఈఓ..సంబంధిత అంశాలపై ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులతో మాట్లాడి వారి వివరణలను సేకరించారు.పాఠశాల పరిస్థితులపై సేకరించిన వివరాలతో నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంఈఓ నర్సింగ్ రావు మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా పాఠశాల వేళల్లో అందుబాటులో ఉండి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలలో ఉండి విద్యార్థుల్లో అవసరమైన విద్యా సామర్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలని ఆదేశించారు.ఉపాధ్యాయుల హాజరును డీఎస్సీ ,ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ విధానాల ద్వారా సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.పాఠశాల సమయాల్లో విధులకు గైర్హాజరయ్యే లేదా అనుమతి లేకుండా పాఠశాల నుంచి వెళ్లే ఉపాధ్యాయులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాలని,పాఠశాలల్లో బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంఈఓ సూచించారు.దుగ్గాపూర్ పాఠశాలపై సేకరించిన వివరణలు, తనిఖీ వివరాలతో కూడిన నివేదికను పై అధికారులకు పంపించినట్లు మండల విద్యాధికారి పి.నర్సింగ్‌రావు తెలిపారు.ఈ తనిఖీలో కందనెల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం.శివకుమార్, దుగ్గాపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం.మహేందర్, ఉపాధ్యాయురాలు స్వాతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.